RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 05 పేజీలు: 12 శుక్రవారం 20 జూన్ 2025

# జూబ్లీహిల్స్ బరిలో నేనే ఉన్నా

మన సాక్షి గొంతుక డెస్క్ తానే కాంగ్రెస్ నుంచి పోటీలో ఉంటానని అజారుద్దీన్ స్పష్టం చేశారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చివరి క్షణంలో తనకు టికెట్ వచ్చిందన్నారు. ఆఖరి నిమిషం వరకు గెలుపు కోసం పోరాడానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మెజార్టీ ఓట్లు కాంగ్రెస్ కే పడేలా తాను పని చేశానని చెప్పుకొచ్చారు. తమ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు కావాలనే తనకు టికెట్ రాదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ విషయం హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.



# ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి వెళ్లిపోతా

మన సాక్షి గొంతుక డెస్క్ తనపై వస్తున్న ఆరోపణలు నిజం నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కావాలనే తనపై బురద జల్లుతున్నారని పేర్కొన్నారు.



# ప్రతి హామీ అమలుచేసి తీరుతాం

మన సాక్షి గొంతుక డెస్క్ మాటల మాంత్రికుడు గత సీఎం కేసీఆర్ వాసాలమర్రిని దత్తత తీసుకొని ఆగం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదోడికి అండగా, భరోసాగా ,పక్షపాతి ధోరణితో అన్ని విధాలుగా పాలన చేస్తున్నామని అన్నారు. చెప్పిన మాటలను ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని అన్నారు. గత ప్రభుత్వం తప్పులను ఒప్పులుగా సోషల్ మీడియా వాడుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అన్యాయం చేశారని అన్నారు. అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ జరిగితే నాకేం సంబంధం?

మన సాక్షి గొంతుక డెస్క్ జగన్ తాడేపల్లి ప్యాలస్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసినప్పుడు, ఇదే ప్రశ్న అడిగినప్పుడు జగన్ ఏమన్నారంటే, "పక్క రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ జరిగితే దాంతో నాకేం సంబంధం? నేను ఎవరి ఫోన్లు ట్యాపింగ్ చేయలేదు కదా? షర్మిళమ్మ తెలంగాణలో పార్టీ పెట్టుకొని రాజకీయాలు చేసేది కనుక కేసీఆర్ ఆమె ఫోన్ ట్యాపింగ్ చేయించి ఉండవచ్చు. కానీ దాంతో నాకేం సంబంధం?" అని జగన్ ప్రశ్నించారు.





# 5 ఎకరాల వరకు రైతు భరోసా నిధుల జమ

మన సాక్షి గొంతుక డెస్క్ 16 సోమవారం రెండు ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉన్న రైతులందరి ఖాతాల్లోకి ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం మూడు ఎకరాల వరకు, బుధవారం నాలుగు ఎకరాల వరకు ఉన్న రైతులందరి ఖాతాల్లో నిధులు జమ చేశారు. గురువారం 5 ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాల్లో నిధుల జమ చేసింది. 4,43,167 మంది రైతుల ఖాతాల్లో రూ.1,189 కోట్లు జమ చేసింది. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన అర్హులైన రైతులందరికి రైతు భరోసా అందించనుంది రాష్ట్ర ప్రభుత్వం.

# 108 మాదిరిగా ఎలక్ట్రిక్ అంబులెన్స్ లు

మన సాక్షి గొంతుక డెస్క్ 2029-30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు 108 మాదిరిగా విద్యుత్ శాఖలో 1912 సేవలను ప్రారంభించామన్నా రు. అర్ధరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా విద్యుత్ సిబ్బంది మెరుగైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఖమ్మం జిల్లాలో వరదలు వచ్చిన సమయంలో ధైర్య సాహసాలతో విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు రాష్ట్ర ఉత్మ య్యుత్ పంపిణి తెగించి అప్పటికప్పుడు స్తంభాలు ఎక్కి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారని గుర్తు చేశారు.





# మెట్రో విస్తరణకు అనుమతివ్వండి

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను సీఎం రేవంత్ రెడ్డివిజ్ఞప్తి చేశారు.అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2కు అవసరం ఎంతో ఉందని వివరంగా తెలియజేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో వారి నివాసంలో గురువారం సమావేశమయ్యారు. రూ. 24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో ఫేజ్-2కుసాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.





# చిత్తశుద్ధితో పని చేస్తున్నాం..

- ఏపీని అభివృద్ధికి చిరునామాగా మారుస్తాం
- ఏడాది సుపరిపాలనపై ప్రగతి నివేదిక
- సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం ముందుకెళ్తోంది
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల
## నుంచి తప్పుకుంటా.. ఈటెల

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ తెలంగాణలో నిర్మించిన అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం అప్పటి క్యాబినెట్ అనుమతి లేకుండా నిర్మించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ స్పందించారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందా మంత్రివర్గ ఆమోదం లేకుండా ఏది జరగదు దీనిపై ఆధారాలు డాక్యుమెంట్లు ఇస్తానని ఇప్పటికే నేను చెప్పానని క్యాబినెట్ ఆమోదం లేదనే వాదన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాలనుంచి తప్పుకుంటా అని ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఒక రాష్ట్రానికి గౌరవప్రదమైన ముఖ్యమంత్రి హోదాలో ఉండి తప్పుడు మాటలు ఆధారాలు లేని మాటలు మాట్లాడితే తన సంస్కారానికి మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన ప్రతి విషయం పూసగుచ్చినట్టు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లకు చెబుతానని ఆయన అన్నారు. మంత్రులు తలో మాట ముఖ్యమంత్రి ఒక మాట ఇలా పసలేని ఆరోపణలు మానుకోవాలని ఈటల రాజేందర్ కాంగ్రెస్ నేతలకు హితవ్ పలికారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని డబ్బు వసూల్..
## నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 19 హైదరాబాద్ డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇప్పిస్తామని కొంతమంది ఆశావాహుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేసిన బండ్లగూడ కు చెందిన అహ్మద్ అంజా మీర్ కౌసర్ అలీలను పోలీసులు అరెస్టు చేశారు. తక్కువ ధరలో డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని నమ్మించి డబ్బు వసూలు చేశారని మోసపోయిన నిర్వాసితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒరిజినల్ పట్టాల మీద పేర్లను ఎడిట్ చేసి అమాయకులకు అంటగట్టారు ఇలా 30 మంది నుంచి 42.35 లక్షలు మోసగాళ్లు వసూలు చేశారు బాధితుల ఫిర్యాదు మేరకు బుధవారం నిందితులను అరెస్టు చేసి 11 నకిలీ పట్టాలు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు టాస్క్ ఫోర్స్ డిసిపి వైవిఎస్ సురేంద్ర తన కార్యాలయంలో వెల్లడించారు. నగరంలో ఇలాంటి మోసాలు చాలా జరుగుతున్నాయని మోసకారుల వలలో పడద్దని పోలీసులు ప్రజలకు సూచించారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన
## మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



(మన సాక్షి గొంతుక )జూన్ 19 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గా నూతనంగా నియమితులైన మను చౌదరి ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారి ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే. సుధీర్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు పుణ్యక్షేత్రాలు ఒక్క రోజు
## 27 నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సుల ఏర్పాటు

(మనసాక్షి గొంతుక) జూన్ 19 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేకబస్సులను ఏర్పాటు చేసిందని జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క రోజులో జోగు లాంబ అమ్మవారి ఆలయం, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయం, పురాతన శివాలయాలు, మంత్రాలయం రాఘవేంద్రస్వామి, వేంక టేశ్వరస్వామి ఆలయాలు దర్శించుకునేలా రూట్మ్యాప్ సిద్ధం చేసిట్లు పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి ఆర్టీసీ బస్సుల సర్వీసులు ప్రారంభం అవుతాయన్నారు. దుండిగల్ నుంచి గండిమైసమ్మ, షాపూర్ నగర్, చింతల్, జగద్గిరిగుట్ట, బాలానగర్, జేబీఎస్ మీదుగా బస్సు సర్వీ సులు కొనసాగనున్నాయి. ఉదయం 5 గంటలు బస్సు ప్రారంభమవుతుందని, తిరిగి రాత్రి 11 గంటలకు దుండిగల్ చేరుకునేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. బుకింగ్, మరిన్ని వివరాలకు 9959226150, 9959615886 నంబర్లను సంప్రదించాలన్నారు.



## స్థానిక సంస్థలకు సిద్ధంగా ఉండాలి

ఖిల్లా ఘనపూర్ మండల్ ( మనసాక్షి గొంతుక ) జూన్ 19పెబ్బేరు మండలంలోని గుమ్మడం గుమ్మడం తాండ తిప్పాపల్లి అయ్యవారిపల్లె గ్రామాలలో వనపర్తి అభివృద్ధి ప్రదాత మాజీ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి ఆదేశానుసారం స్థానిక సంస్థలు ఎప్పుడు పెట్టిన సిద్ధంగా ఉండాలని మండల అధ్యక్షులు వనం రాములు ఆధ్వర్యంలో %దీ=వా% మండల నాయకులు పర్యటించారు.ఎన్నికల్లో కల్లి బొల్లి హామీలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు.రైతు బంధు ఎకరానికి 15,000 ఇస్తా అని చెప్పి , ఇవ్వకుండా రైతులను వంచించింది. ఆరుకాలం పండించిన రైతు కి నీళ్లు ఇవ్వకపోగా, నానా తిప్పలు పడి పంట పండి%శీ%చాక తరుగు పేరు తో రైతు నడ్డి విరగొట్టిన పరిస్థితి చూస్తున్నాం. అలాగే తులం బంగారం ఇస్తా అని మోసం చేశాడు.యిలా ఏది చూసినా రైతులను ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసపోతే గనక మనను దేవుడు కూడా కాపాడలేడు. కనుక స్థానిక ఎన్నికల్లో %దీ=వా% పార్టీ గెలవాలని మండల నాయకులు కోరారు.కార్యక్రమం లో టౌన్ పార్టీ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి %దీ=వా% ముఖ్య నాయకులు కర్రే స్వామి పెద్దింటి వెంకటేష్ వడ్డె ఈశ్వర్ రాజశేఖర్ సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ మధు గోవిందు నాయుడు గట్టయ్య రంగదాస్ స్వామినాథ్ బాలస్వామి సాయి చెన్నయ్య ఆంజనేయులు బాలస్వామి సోషల్ మీడియ మూర్తి అంజి రవి సొప్పరి బీచుపల్లి మద్దిలేటి సోషల్ మీడియ కురుమూర్తి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి పలు ఆహ్వానాలు,
## వినతులు అందజేసిన నియోజకవర్గ ప్రజలు



(మన సాక్షి గొంతుక )జూన్ 19 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందినా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేసిన ప్రజలుఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఏ సమస్యలున్నాగాని నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ప్రజలు నేరుగా తన సొంత నివాసంకు వచ్చి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించడం జరిగిందిఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు కార్యకర్తలు మహిళా సంఘాల నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




## కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు మన సంక్షేమ నాయకులు,
## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కార్పొరేటర్ జగన్

(మన సాక్షి గొంతుక) జూన్ 19 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి 126 జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ కు చెందిన బి.వీరయ్య (37) తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్య చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను సంప్రదించారు. ప్రజా సంక్షేమాన్ని ప్రథమ ప్రాముఖ్యతనిచ్చే ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా స్థానిక కార్పొరేటర్ జగన్ ఎల్.ఓ.సి.చెక్కును లబ్ధిదారుడు వీరయ్య కుటుంబానికి చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు, అర్హులైన ప్రతీ నిరుపేద కుటుంబం ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు పాపులు గౌడ్, సాజిద్, మైముద్, ఆజమ్, మద్ది శ్రీనివాస్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తిప్పాయిపల్లి గ్రామం లో
## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం

ఖిల్లా ఘనపూర్ మండల్( మన సాక్షి గొంతుక : జూన్ 19ప్రజా ప్రభుత్వంలో ప్రతి పెదకుటుంబానికి ప్రతిఒక్కరికి నివాసం ఉండటానికి మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయటడం జరిగింది. లబ్ధిదారులు 600 పీట్లకు మించకుండా 400 పీట్లకు తగ్గకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని గౌరవ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం ఈ సమావేశం లో లబ్ధిదారులకు వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో గ్రామ పంచాయతి కార్యదర్శి జ్యోతి మరియు ఇందిరమ్మ కమిటీసభ్యులు. లబ్ధిదారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింద


## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
## పుట్టినరోజు వేడుకలు



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియతమ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భావి భారత ప్రధాని, లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది..అలాగే యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు



శనిగారపు తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, మరియు పెన్నుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగుల పేట సంజీవ్, దీండు ప్రవీణ్ , కంచర లక్ష్మణాచారి, ఎండి ఇమామ్ కోరపు వెంకటేష్ , నాగులపేట సంజీవ్ , వీరబత్తిని ప్రసాద్, నల్ల తిరుపతిరెడ్డి , కటకం వినయ్, ప్రతాప్, బాబు, మల్లయ్య , నక్కా అనిల్, కంటే అరుణ్, నరసింహారెడ్డి, పొన్నం మల్లేశం రామాంజనేయులు, కట్టుకూరి ప్రశాంత్, హరినాథ్, శంకర్ గౌడ్, రామగిరి మురళి, గుర్రం వెంకన్న , భోగరాజు, శంషుద్దీన్ , సల్మాన్ , కోరే రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా రాహుల్ గాంధీ
## పుట్టిన రోజు వేడుకలు

మనస్సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ దేశ కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి పెట్టి తమ అభిమానాన్ని చాటుకుంటూ రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి కుమార్ సేవాదళ్ అధ్యక్షుడు అదురి శ్రీను మైనారిటీ సెల్ అధ్యక్షులు జహంగీర్ పట్టణ ఐ ఎన్ టీ యూ సి అధ్యక్షుడు బాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరి వంశీ కృష్ణ పతేయ్ పరపు సంగయ్య సంపసల రామకృష్ణ తలుపుల వెంకటేశ్వర్లు కోట డేవిడ్ మాగం ప్రసాద్ బండారి నర్సింహారావు మోదుగుబాబు రామారావు ఆవులకిరణ్ మునుగోటి వెంకటేశ్వర్రావు యర్రగుంట రమేష్, తన్నీరు రామకృష్ణ మైలవరపు చక్రి మొహమ్మద్ రహీం సాలిక సురేష్ రామకృష్ణ మరియు యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 20 జూన్ 2025

# ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు





మనస్సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలంలోని బోనకల్ జడ్పీఎస్ ఎస్ హైస్కూల్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ వారి యొక్క ఆధ్వర్యంలో "తెలంగాణ సాంస్కృతిక సారథి" చాపలమడుగు కోటేశ్వరరావు బృందం ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా "ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచితంగా విద్య, మధ్యాహ్నం సన్న బియ్యం తో భోజనం ఒక్కొక్కరికి రెండు జతల ఉచిత యూనిఫాం ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందిస్తుందని ప్రైవేటు పాఠశాలలకూ ధీటుగా ఇంగ్లీష్ లోప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యను అందిస్తుందని వివరించడం జరిగింది కార్యక్రమంలో బోనకల్ యం ఇ ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు . పాల్గొన్న కళాకారులు చాపలమడుగు కోటేశ్వరరావు బంక భద్రయ్య, బాణోత్ రవి పరకాల అజయ్ పాల్గొన్నారు.



# ఖిల్లా ఘనపురంలో ఇందిరమ్మ ఇల్లు

ఖిల్లా ఘనపూర్ మండల్ మనసాక్షి) గొంతుక : జూన్ 19మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గుపోసి ప్రారంభిచటం జగిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇంటి యజమాని గ్రామపంచాయతీ ప్రధానకార్యనిర్వహన అధికారి లిరవితేజ రెడ్డి మండల కాంగ్రెస్ సినియార్ నాయకులు మునగాల.బాబు గారు క్యామ.రాజు ఆగారం. ప్రకాశ్ గార్లు మరియు మాజీ డిప్తి యాదగిరి గారు ఆంజనేయులు ఆక్యారి వెంకటేష్ గ్రామస్తులు పాల్గొని పెద్దయెతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది



# తెలంగాణ పబ్లిక్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీలు ఏర్పాటు

మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ జి ఎహె ఎస్ సిరిపురం నందు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు నిర్మాణం కొరకు తల్లిదండ్రులు సమావేశం ను ఎహె యం. మురళి మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌరవ జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ గ్ చుంచు. రామకృష్ణ గారు, గౌరవ మధిర మండల యం ఇ ఓ వై. ప్రభాకర్ ముఖ్య అతిథులు గా హాజరై స్కూల్ ఏర్పాటు విధి,విధానాలను స్పష్టంగా వివరించడం జరిగింది. జిల్లాలో ఫైలెట్ ప్రాజెక్టు గా సిరిపురం లో ఈ పాఠశాల ను ఏర్పాటు చేస్తున్నందున గ్రామస్తులు సహకరించాలని తెలియచేశారు.ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు రాజకీయ నాయకులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.గ్రామస్తుల నుండి సలహాలను కమిటీ ఎంపిక కు తీసుకోవడం జరిగింది.. అడ్వైజరీ కమిటీ 30 మంది తో మరియు తల్లుల కమిటీ 10 మంది తో 2 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మొత్తం సీ ఆర్ పీ కె బాబురావు కో – ఆర్డినేట్ చేయడం జరిగింది.ఏకగ్రీవం గా ఎంపికైన కమిటీ సభ్యులను అధికారులు అభినందించడం జరిగింది.అలాగే ఏకగ్రీవంగా కమిటీ ఎంపిక కావడానికి సహకరించినందుకు గ్రామస్తులు కు ధన్యవాదాలు తెలియచేశారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..




పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ అన్నారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం మహిళ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం శ్రీజ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ ఆశాజ్యోతి, త్యాగాల కుటుంబాల నుంచి వచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండలాల మహిళ నేతలు పాల్గొన్నారు




# రంగారెడ్డి జిల్లా రైతులందరికీ రైతు భరోసా అందించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:తెలంగాణ ప్రభుత్వం చివరి మూడు, నాలుగు రోజులుగా వర్షాకాలం సీజన్ పంటలకై రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం అందించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మినిస్టర్ క్వార్టర్స్ లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ..రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్ మెట్, హయత్నగర్, ఇబ్రహీంపట్నం, బాలాపూర్, మహేశ్వరం, శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట, శేరిలింగంపల్లి మండలాల్లోని 48,184 ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్న 36,220 మంది రైతులకు ఈ పథకం వర్తించలేదని తెలిపారు.తాము కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందిన రైతులమేనని, వ్యవసాయం చేస్తూనే ఉన్నామని, అందువల్ల తమకు కూడా పెట్టుబడి సహాయం అందాలని వారు తెలంగాణ ప్రభుత్వానికి రైతుల తరపున విజ్ఞప్తి చేశారు.వచ్చే 10 రోజుల్లో ఆయా మండలాలకు చెందిన రైతులకు కూడా రైతు భరోసా అందించాలనీ, లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల తరపున భారీ స్థాయిలో ఉద్యమానికి దిగుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి,(బంటి), జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ వెంకటరమణ రెడ్డి, రైతు సంఘం జిల్లా మాజీ కోఆర్డినేటర్ వంగేటి లక్ష్మారెడ్డి, విటల్ రెడ్డి, యాచారం అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ కృపేష్, బుడదరామరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, కొత్త కిషన్ గౌడ్, ఆకుల యాదగిరి, అల్వాల వెంకటరెడ్డి, మంద సురేష్, పి భాష, మొద్దు అంజిరెడ్డి, గంగడి భాస్కర్ రెడ్డి, పాశం దామోదర్, జెర్కోని రాజు, నిట్టు జగదీశ్వర్, పాతూరి రాజేష్ గౌడ్, చిన్న నాయక్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా గ్యార మల్లేష్ నియామకం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం బేహన్జి కుమారి మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ రాష్ట్ర అధ్యక్షులు మందా ప్రభాకర్ ఆదేశాల మేరకు బుధవారం రంగారెడ్డి జిల్లాలోని జిల్లా కమిటీ పదాధికారులు ఏడు అసెంబ్లీల పదాధికారుల సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశం. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి లింగంపల్లి యాదగిరి హాజరై మాట్లాడుతూ.. కార్యకర్తలకు దిశా నిర్దేశం సూచించారు. ఈ సమావేశంలో 13 సంవత్సరాలుగా బి.ఎస్.పి పార్టీకి ఎన్నో సేవలు అందించిన గ్యార మల్లేష్ ను రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమించారు. గ్యార మల్లేష్ మాట్లాడుతూ.. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ.. పార్టీ బలోపేతం కోసం, భారత రాజ్యాంగం రక్షణ కోసం, బహుజనులకు రాజ్యాధికారం కోసం, బీసీలకు న్యాయబద్ధమైన 60 శాతం రిజర్వేషన్ ల కోసం, ప్రభుత్వ విద్యా, వైద్యం, ఉపాధి కోసం శక్తికి మించి పని చేస్తానని ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిలు దొడ్డి శ్రీనివాస్, బండారి రవికుమార్ ముదిరాజ్,జిల్లా కమిటీ సభ్యులు 7 అసెంబ్లీ ల నాయకులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన శంకర్పల్లి బీజేపీ నేతలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని శంకర్పల్లి మండల, మున్సిపల్ బిజెపి నాయకులు గురువారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సీఎంను స్థానిక నేతలు శాలువాతో ఘనంగా సత్కరించి ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు. రానున్న సంస్థాగత ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండల, మున్సిపాల్టీలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని, పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని స్థానిక నేతలకు సీఎం సూచించినట్టు రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్ పేర్కొన్నారు. మాజీ సీఎంను కలిసిన వారిలో సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మాజీ ఎంపీపీ నరసింహ, భయానంద్, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, ఆంజనేయులు గౌడ్, రాజశేఖర్ రెడ్డి, గాలయ్య, సింహరాజు ఉన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుక

## ఘనంగా నిర్వహించిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి




ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం మతతత్వ బిజెపి పార్టీతో అలుపెరుగని పోరాటం చేస్తున్నారు అన్నారుబికన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మండుటెండలో వానలో చలిలో 4500 కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేసి దేశంలో బిజెపి అరాచకాలు నిండగట్టిన ఘనుడు రాహుల్ గాంధీ అన్నారు దేశంలోని పేద బడుగు బలహీన వర్గాలను యువతను అభివృద్ధి వైపు నడిపించడమే లక్ష్యంగా శ్రీ రాహుల్ గాంధీ ముందుకు వెళ్తున్నారు అని కొనియాడారురాహుల్ గాంధీ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలి అని కోరుకుంటూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి–నర్సింలు పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాలపర్పాటు కోసం...




ఖిల్లా ఘనపూర్ మండల్ మనసాక్షి గొంతు క ) :జూన్ 19 – 06 – 2025

ఖిల్లాఘణపురం పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ గారి ఆధ్వర్యంలో ...ఊరు మొత్తం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం.... మా వంతు సహాయంగా... గ్రామంలో వుండే సమాజం సుఖశ%శీ%తోషాలతో జీవించాలని ఎక్కడ శాంతి భద్రతలకు విఘాతం కలిగినా ఎక్కడ అవాంచనీయ సంఘటనలు జరిగి నా, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు ఎవరు చేసినా, వీటిని చేదించడానికి శ్రీకారం చుట్టిన పోలీస్ స్టేషన్ ఇంచార్జ శ్రీ సి సురేష్ గౌడ్ సబ్ ఇన్స్పెక్టర్ గారికి క్యామా వెంకటరమణ మాజీ సర్పంచ్ కుటుంబం తరపున సీసీ కెమెరాలకోసం ::– వారి భార్య చేతులమీదుగా 10,000 పదివేల రూపాయలు విరాళంగా శ్రీమతి కె అజంతా వెంకటరమణ అందించడం జరిగింది...




# పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

తిరుమలాయపాలెం. మన సాక్షి గొంతుక దినపత్రికతెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటీవల కాలంలో మృతిచెందిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఒక్కొ కుటుంబాలకి. రూ 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మండల మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి డైరెక్టర్ జడల నగేష్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ సిరిగద్దే ఉపేందర్ మాజీ ఎంపిటిసి గొల్ల లింగయ్య యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ షేక్ సైపుద్ధిన్ రావూరి యాకోబ్రావ్ చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య గోపోజు నవీన్ షేక్ సలీం షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహేశ్వరం ఏఈ చక్రపాణి

ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన జర్నలిస్ట్ శ్రీకాంత్



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... ఏడ వార్డు ఆరోవ వార్డు మధ్యలో మూడు స్తంభాలకు గాను గత మూడు సంవత్సరాల నుండి సమస్య ఉందని మహేశ్వరం ఏ ఈ చక్రపాణి దృష్టికి సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేయడం జరిగింది వెంటనే స్పందించిన ఏ ఈ చక్రపాణి తన సిబ్బందితో... ఒకరోజు ముందు లైన్ మెన్ శ్రీనివాస్ ని మరియు బిల్ కలెక్టర్ వెంకటేష్ ని పంపించి అక్కడ ఉన్న సమస్యను గమనించి వెంటనే జూన్ 19 2025 గురువారం రోజున ఆ యొక్క సమస్యకు విముక్తి కల్పించడం జరిగింది వెంటనే స్పందించి కరెంటు సమస్యను తీర్చినందుకు సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది మరియు బస్తీవాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




# రైతు ప్రభుత్వంలో అన్నదాతలకు అన్యాయం జరగదు

**మహేశ్వరం మండంలో ప్రతీ రైతుకు భరోసా ఇచ్చేలా కృషి విపక్షాల రాజకీయ రాద్దాంతాన్ని కర్షకులు నమ్మొద్దు: కెఎల్ఆర్ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లిన లక్ష్మారెడ్డి.**



మనసాక్షి గొంతుక ప్రతినిది,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వ్యవసాయం చేసే ప్రతీ అన్నదాతకు రైతుభరోసా అందేలా కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.కందుకూరు, మహేశ్వరం మండలాలను అర్బన్ ప్రాంతాలుగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి ప్రతీ రైతుకు భరోసా డబ్బులు అందేలా చూస్తానని లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు కిచ్చెన్న దృష్టికి తీసుకురావటంతో... వెంటనే సంబంధిత వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు కేఎల్ఆర్.అర్బన్ ప్రాంతంలో భూములున్న రైతులందరికీ ఇవ్వాలని కోరుతానని కిచ్చెన్న చెప్పారు.మహేశ్వరం మండలంలో 12వేల 978 ఎకరాలు, కందుకూర్ లో కొంత భూమి, బాలాపూర్ మండలంలో 3వేల ఎకరాలను అర్బన్ ప్రాంతంగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు.అర్బన్ ప్రాంతంలో సైతం సీజన్ బట్టి పంటలు, మామిడి, జామ, కూరగాయలు, పండ్ల తోటల రైతులకు ఇబ్బందులు లేకుండా తప్పకుండా రైతు భరోసా, బీమా, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానని కేఎల్ఆర్ అన్నదాతలకు భరోసా ఇచ్చారు.రైతు ప్రభుత్వంలో ఏ ఒక్క కర్షకుడికి అన్యాయం జరగదన్నారు.విపక్షాల రాజకీయ రాద్దాంతాన్ని ఎవరూ పట్టించుకోవద్దని కిచ్చెన్న తెలిపారు.



## ముస్తాబాద్ లో టాస్క్‌ఫోర్స్ టీమ్ ఆకస్మిక తనికి

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో, ముస్తాబాద్ మండలం లోని వివిధ విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలు ని ముస్తాబాద్ మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, ముస్తాబాద్ మండల ఎస్ఐ గణేష్, తంగళపల్లి మండల వ్యవసాయ అధికారి సంజీవ్ ఆకస్మికంగా తనికి చేసారు.ఈ సందర్భంగా లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు తనిఖీ చేసారు మరియు సరిగ్గా నిర్వహించాలి అని హెచ్చరించారు.అదేవిదముగా డీలర్లు నకిలి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మకూడదు అని, రైతులకు ఉపయోగ పడేవి మాత్రమే అమ్మవలెను అని సూచించారు.రైతులు రశీదు లేకుండ ఎరువులు, విత్తనములు కొనకూడదు అని తెలియజేసారు మరియు ఎక్కడైనా అక్రమంగా ఎరువులు, విత్తనాలు నిల్వ చేసినా, విక్రయించినా తమ దృష్టికి తీసుకు రావాలి అని సూచించారు



## దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదే: కెఎల్ఆర్

**తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో వేడుకలు**

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో..దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.ఇందిరమ్మ, రాజీవ్ గాంధీల వారసుడు, భావిభారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేఎల్ఆర్ సూచన మేరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో రక్తదానం చేశారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి... కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు.రాష్ట్రంలోనే కాదు... దేశంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని కిచ్చెన్న అన్నారు.బీజేపీ హయాంలో కేవలం కార్పొరేట్ వ్యవస్థలే బాగుపడుతున్నాయని... బీదవాళ్లకు ఎలాంటి సహాయం, అభివృద్ధి ఫలాలు అందటం లేదని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, కులగణన చేసి దేశానికే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని కేఎల్ఆర్ అన్నారు.కాంగ్రెస్, రాహుల్ గాంధీతోనే దేశానికి సామాజిక న్యాయం అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని జైకాంగ్రెస్, జైరాహుల్, జైరేవంత్, జైకేఎల్ఆర్ అంటూ నినాదాలు చేశారు.




## రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా.. నోట్ బుక్స్ పెన్సు పంపిణీ

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)లోకసభ ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో సుభాన్ పూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కేక్ కట్ చేసి విద్యార్థులకు నోటుబుక్కులు,పెన్నులు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్,కాంగ్రెస్ నాయకులు బొల్లు కుమార్,తిరుపతి రెడ్డి,రావుఫ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల రమేష్,ఏర్పుల శ్రీశైలం,నర్రా శేఖర్,నాగేందర్ నాయక్,రవి నాయక్ భాస్కర్ నాయక్,రవీందర్ నాయక్,రాజు నాయక్,గుత్తి శ్రీను మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ అంటే 140 కోట్ల ప్రజలు నమ్మకం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లోనవతరం కోరుతున్న నాయకత్వం,, 140 కోట్ల ప్రజల నమ్మకం,, సమైక్య భారత స్వాప్నికుడు.. రాహుల్ గాంధీ కి జన్మదిన శు భాకాంక్షలు..మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ఈరోజు మహేశ్వరం గ్రామం లో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల రాహుల్ గాంధీ కి జన్మదిన సందర్భంగా స్కూల్లో చిన్న పిల్లలకు బుక్కులు పంపిణీ ఇవ్వడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలోమహేశ్వరం మండలం ఎస్టీసీఎల్ మాజీ రాజు నాయక్,పాండు నాయక్,మహేశ్వరం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు స్కూల్ హెడ్మాస్టర్ మరియు స్కూల్ టీచర్లుపాల్గొనడం జరిగింది




## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**రక్తదానం చేసేందుకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ కొత్తపేట చౌరస్తాలోని ఎన్ఎస్ యుఐ నాయకులు రంజిత్ ఆధ్వర్యంలో భావి భారత ప్రధానమంత్రి, ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత శ్రీరాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదానం కార్యక్రమం పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి రాహుల్ గాంధీ కి బచ్చన్నపేట మండలం నుండి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య , టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, ఎండి మసూద్, బాలకిషన్, గిద్దెల రమేష్, జిల్లా రాజేశ్వర్, గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, దాచేపల్లి నర్సింగరావు, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, జంగిలి స్వామి, వంచ వెంకటరెడ్డి, గుట్ట డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి సూత్రపు రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నాగేష్, అక్కిరెడ్డి శ్రీధర్, సిద్ధిరాములు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, నాయకులు శ్యాంసుందర్, గని గౌడ్, నీల రమేష్, పస్తం పోశయ్య, గంగరబోయిన మహేందర్, చింతల కర్ణాకర్ ,వద్ది ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు గా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక



మన సాక్షి గొంతుక /జనగామ, జూన్19:తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు గా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక అయినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని గాయత్రి గార్డెన్స్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లా ద్వితీయ మహాసభ జరుగగా ఈ కార్యక్రమానికి మామిడి సోమయ్య హాజరై జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ జిల్లా కమిటీ లో జిల్లా కార్యదర్శి చింతకింద కృషమూర్తి,కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ, గంగారబోయిన జానకిరాములు,నాసాగోని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా భాగిర్తి నరేష్,బాలయ్య, వేముల నర్సింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా వల్లాల జగన్,నరాబోయిన గోపాల్, ఎనమల్ల సత్యనారాయణ,జాతీయ కౌన్సిల్ సబ్యులుగా గూడూరు లెనిన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి పులిపల్పుల ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్,విజయ్ కుమార్,కరీంనగర్ కార్యదర్శి బాబురావు జిల్లా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 20 జూన్ 2025



# జెల్ పల్లిలో భార్య ఇద్దరు పిల్లలు అదృశ్యం

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలో ఘటన19.06.2025 ఉదయం 10:00 గంటలకు,జాతవత్ వెంకటేష్ %వా/శీ% రాంజీ, వయస్సు 32 సంవత్సరాలు, వృత్తి:డ్రైవర్,నిత్య ఎన్‌క్లేవ్,జల్‌పల్లి,రంగారెడ్డి జిల్లా పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల వివరాలు ప్రకారం ఫిర్యాదుదారుడు తన భార్య మరియు ఇద్దరు పిల్లలతో కలిసి గత 6 సంవత్సరాలుగా జల్‌పల్లిలో నివసిస్తున్నాడు.17.06.2025 సాయంత్రం సుమారు 7:00 గంటలకు, ఫిర్యాదుదారుడు మరియు అతని భార్య మధ్య వైవాహిక వివాదం ఏర్పడింది,దాంతో రాత్రి గొడవలో అతను ఆమెను కొట్టినట్లు పేర్కొన్నారు.అనంతరం,అతను పనికి వెళ్ళిపోయాడు.18.06.2025 ఉదయం 06:00 గంటలకు విధుల నుండి తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు,అతని భార్య పిల్లలతో కలిసి ఇంటి నుండి వెళ్లిపోయినట్లు గమనించగా,అప్పటి నుండి ఆమె తిరిగి రాలేదని పేర్కొన్నారు.చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆమె ఎక్కడ కనిపించలేదని తెలిపారు.తప్పిపోయిన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి:భార్య: ముఖం: ఓవల్,రంగు: ఫెయిర్, ఎత్తు: 5 అడుగులు 2 అంగుళాలు.ముదటి కుమారుడు సుశాంత్:ముఖం: ఓవల్, రంగు: ఫెయిర్, ఎత్తు: 3 అడుగులు 8 అంగుళాలు.చిన్న కుమారుడు శ్రీశాంత్: ముఖం: ఓవల్, రంగు: ఫెయిర్, ఎత్తు: 3 అడుగులు.ఫిర్యాదుదారుడు,అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.



## శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ

# జన్మదిన వేడుకలు ఘనంగా

### శంషాబాద్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

శంషాబాద్, జూన్ 19 (ప్రత్యేక ప్రతినిధి మన సాక్షి గొంతుక):

దేశ భవిష్యత్తు నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు సందర్భంగా శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ %–% "రాహుల్ గాంధీ యువతకు ఆదర్శం. దేశాన్ని సమానత్వం, న్యాయం పట్ల నిబద్ధతతో ముందుకు నడిపించగల నాయకుడు. విలువలతో కూడిన రాజకీయానికి ప్రతిరూపం ఆయన. భవిష్యత్ భారతదేశానికి అవసరమైన మార్గదర్శి రాహుల్ గాంధీనే" అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ మున్సిపల్ చైర్మన్ సంజయ్ యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, బొబ్బిలి శేఖర్, కౌన్సిలర్లు మాక్కూర్ శ్రీకాంత్, తాజ్ బాబా, మహేందర్ ముదిరాజ్, ఎంపీటీసీ అశోక్, సర్పంచులు లింగం యాదవ్, జగన్నాథం, నజీర్ భాయ్, చందు యాదవ్, మీట్టు లింగం గౌడ్, రవీందర్ నాయక్, రవి నాయక్, చింతబాయ్, లింగామయ్య, ఉమా అన్న, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అక్రమ్, శ్రీధర్, సంజు, గణేష్, మని, అభి తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ తత్వాన్ని, నైతిక విలువలను సమాజానికి చాటిచెప్పే నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజును ప్రతి కార్యకర్త ప్రేరణగా తీసుకోవాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# భూత్పూర్ మాజీ ఛైర్మన్ తల్లి సత్తార్ కమలమ్మకు శ్రద్ధాంజలి

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ మందడి సరోజ్ రెడ్డి నివాళులు



భూత్పూర్, జూన్ 19 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):భూత్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ మాతృమూర్తి సత్తార్ కమలమ్మ (వయసు 85) ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృతికి పలువురు ప్రముఖులు విచారం వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న మాజి మంత్రి శ్రీనివాస్ గౌడ్ భూత్పూర్ కు చేరుకుని, బస్వరాజ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని కమలమ్మకు గౌరవపూర్వకంగా నివాళులు అర్పించారు.అలానే, హైదరాబాద్ హైకోర్ట్ సీనియర్ అడ్వకేట్, బీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి కమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. కుటుంబానికి ఈ శోకం తీరని లోటు అని ఆయన అన్నారు. కమలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ప్రధాని నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు

### తెలిపిన వెంకటేశ్వర్ ముదిరాజ్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక జూన్ 19 హైదరాబాద్ ప్రపంచంలో అగ్రస్థానానికి మన దేశాన్ని తీసుకెళ్ళిన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతదేశ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వం ఇంకా ఈ భారతదేశానికి ఎంతో అవసరం ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న మన ప్రియతమ ప్రధాని నరేందర్ మోడీ ఈరోజు సీనియర్ సిటిజన్ దృష్టిలో పెట్టుకొని వాళ్లకు రైలు ప్రయాణం బస్సు ప్రయాణము ఉచితంగా కలిగించిన దేశ ప్రధానికి సీనియర్ సిటిజెన్లు ఎంతో రుణపడి ఉన్నారు. సీనియర్ సిటిజన్లో తక్కువ జీతాలతో వారు ఎక్కడ వేల్లాలి అన్న డబ్బుతో కూడింది గనుక దేశ ప్రధాని ఆలోచించి నిర్ణయం తీసుకున్నందుకు సీనియర్ సిటిజెన్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.అని దేశ ప్రధానికి జై భారత్ మాతాకీ వందేమాతరం పొట్లకాయల వెంకటేశ్వర ముదిరాజ్ ముదిరాజ్ సీనియర్ సిటిజన్ తెలంగాణ సెక్రటరీ తెలిపారు.



## తపాలా శాఖ సామాజిక అభివృద్ధి,

# అవగాహన కార్యక్రమం:

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:తపాలా కార్యాలయాల ద్వారా కేంద్ర ప్రభుత్వం పలు రకాల లాభదాయక పొదుపు సేవింగ్స్ పథకాలు, ఇన్సూరెన్స్ పథకాలు ప్రవేశపెట్టినదని వీటిని గ్రామీణ ప్రజలు వాటిని సద్వినియోగ పరచుకోవాలని నల్గొండ సౌత్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎస్. రమేష్ కోరారు.. గురువారం గుర్రంపోడ్ పట్టణం లో నిర్వహించిన తపాలా శాఖ సామాజిక అభివృద్ధి అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ అధిక వడ్డీని, లాభాలతో కూడిన పోస్టాఫీసు పొదుపు పథకాలు, మరియు ఇన్సూరెన్స్ పథకాలు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని లబ్ది పొంద వచ్చని మరియు ఈ పథకాలను సద్వినియోగ పరచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు సబ్ పోస్ట్ మాస్టర్ అంకులయ్య, మెయిల్ ఓవర్ సీర్స్ %వీ%.శ్రీకాంత్ మరియు పోస్టల్ సిబ్బంది, బ్రాంచి పోస్ట్ మాస్టర్లు, గుర్రంపోడు గ్రామస్తులు పాల్గొన్నారు

## క్యూబా కాలనీవాసులకు భరోసా కల్పించిన

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని



జల్పల్లి మునిసిపాలిటీ పరిధిలోని క్యూబా కాలనీలో ఎన్నేళ్లుగా నివసిస్తూ తాము నిర్మించుకున్న ఇళ్లపై భయాందోళనలో ఉన్న నివాసితులకు బిమాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి అండగా నిలిచారు. ఇటీవల హైడ్రా అధికారులు కొందరు కాలనీవాసులకు ఇచ్చిన నోటీసులపై స్పందించిన ఆమె, స్వయంగా క్యూబా కాలనికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా కాలనీవాసుల ఆందోళనను సమీక్షించిన ఎమ్మెల్యే "ఇవాళ కష్టపడి ఒక్కొక్క రూపాయి కూడబెట్టి నిర్మించుకున్న ఇళ్లు వీరికి జీవనాధారంగా మారాయి. వీళ్లు అక్రమంగా భూమిని ఆక్రమించినవారు కారు. రెక్కాడితే డొక్కాడే జీవితం గడిపే సామాన్య ప్రజల ఇళ్లు కూల్చేయడం అన్యాయం. ఈ చర్యలు మానుకోవాలి" అని హైడ్రా చర్యలను ఖండించారు.తదనంతరం ఎమ్మార్వోతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ఆమె, కాలనీవాసులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రజలు గుండె నొప్పితో నివసించకుండా భరోసాతో ఉండేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ఇకపై స్థానికుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం జల్పల్లి మునిసిపాలిటీ 28వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను కూడా ఆమె పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పులిచెర్ల టు పోతునూరు స్టేజి వరకు రోడ్డు వేయాలని అధికారులకు బొడ్డుపల్లి చంద్రశేఖర్ గతంలో ఇచ్చిన వినతి కి అధికారుల నుండి వచ్చిన సానుకూలమైన స్పందన

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం





పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి సంబంధించిన పోతునూరు నుంచి పులిచర్ల వరకు 5.5 కిలోమీటర్ల రహదారి అభివృద్ధి ఓ దీర్ఘకాలపు సమస్యగా మారింది. పల్లె ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే ఈ ప్రాజెక్టు గతంలో రెండు సార్లు నిధులు మంజూరైనప్పటికీ, అనేక కారకాల వల్ల పనులు నిలిచిపోయాయి.పనుల చరిత్ర రెండు విడతల మంజూరు.1.2021.22లోరూ 130.14 లక్షల యమ్ ఆర్ ఆర్ గ్రాంటు మంజూరు.టెండర్లు పూర్తయ్యాయి, కాని పనులు నిలిచిపోయాయి2.2024.25లో రూ 189.60 లక్షల రూపాయల గ్రాంటు మళ్లీ మంజూరు.తిరిగి టెండర్లు వేసినా, పనులు ప్రారంభించలేదు.ప్రజల ఆశలు, ఆందోళనలు ఇటివల గ్రామ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్న నేపథ్యంలో, ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన తెలంగాణ బీసీ సమాజ్ అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్, సంబంధిత అధికారులను పలుమార్లు కలిసి, పూర్తిగా వివరాలు కోరారు. అధికారులను సమగ్రంగా చైతన్యపరిచి, ప్రజల ఆకాంక్షలను వారి దృష్టికి తీసుకెళ్లారు.తాజా పరిస్థితి సానుకూల స్పందన ఇప్పుడు, రహదారి పనుల పునఃప్రారంభానికి అవసరమైన రెవిసెడ్ టెండర్ ప్రక్రియ అధికారులు ప్రారంభించారు. టెక్నికల్ పాయింట్లు, బిల్లుల క్లియరెన్స్, పాత అడ్డంకుల తొలగింపు వంటి అంశాలపై అధికారులు చొరవ చూపడం సానుకూల పరిణామంగా మారింది.అధికారులు తెలిపారు పనులు ప్రారంభానికి ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి.పాత పని నిర్వహణ దశలను సమీక్షించారు. ప్రజలకు లబ్ధి చేకూరేలా ఉండేలా పనులు మళ్లీ మొదలవుతాయని సంకేతాలు వెలువడుతున్నాయి.బొడ్డుపల్లి చంద్రశేఖర్ వ్యాఖ్య ఇది కేవలం ఒక రహదారి కాదు. ఇది పల్లె ప్రజల పోరాటానికి ప్రతిఫలం. రెండు సార్లు నిలిచిన ప్రాజెక్టును మళ్లీ ముందుకు తీసుకురావడం బహుజన సమాజ ఆత్మగౌరవానికి సంకేతం. అధికార యంత్రాంగం సానుకూలంగా స్పందించడాన్ని స్వాగతిస్తున్నా. ఇక గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పనులు పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన సమయం ఇది. బొడ్డుపల్లి చంద్రశేఖర్ కృతజ్ఞతలునల్గొండ జిల్లా అధికార యంత్రాంగానికి పెద్దవూర మండల అధికారులకు రోడ్డు శాఖకు ఈ ఉద్యమంలో మద్దతిచ్చిన బుడిగపాక సత్యనారాయణ,బుడిగపాక లక్ష్మయ్య, జిల్లా కొండలు, నిమ్మనగూటి సీనయ్య నిమ్మనగోటి నాగరాజు కు పులిచర్ల పోతునూరు రహదారి అభివృద్ధికి సంబంధించి ప్రజల ఆశలు మళ్లీ నూతన ఊపును పొందాయి. ఇది ప్రారంభమైతే పల్లె అభివృద్ధికి, వ్యవసాయ, విద్యా, ఆరోగ్య రంగాల కదలికలకు సహాయపడుతుందిబొడ్డుపల్లి చంద్రశేఖర్అధ్యక్షుడు, తెలంగాణ బీసీ సమాజ్

# మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

### ఎంపీడీఓ కార్యాలయం లో వనిత టీ స్టాల్ ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ .

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేటరాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,అందుకనుగుణంగా మహిళా సంఘా సభ్యులతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వివిధ యూనిట్ లను ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.బచ్చన్నపేట మండలంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన రేణుక అనే ఎస్ హెచ్ జి సభ్యురాలు రచన మహిళా సమైక్య ద్వారా రెండు లక్షల ఋణం పొంది వనిత టీ స్టాల్ ని ఏర్పాటు చేసుకున్నారు.దీనిని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్



భాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా బ్యాంక్‌ల నుంచి రుణాలు అందేలా చేసి ఒక ప్రణాళికతో, మార్కెట్ డిమాండ్‌ను అనుసరించి సభ్యులు ఈ పథకాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.ప్రతీ మహిళ ఆర్థికంగా బలపడాలని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ,స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు.డిమాండ్ కి తగ్గట్టు గా బిజినెస్ ని పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం వనిత టీ స్టాల్ లో అందరికి కలెక్టర్ టీ ఆర్డర్ చేసి, అట్టి బిల్ మొత్తాన్ని యజమాని రేణుక కి అందించారు.ఈ కార్యక్రమం లో డి ఆర్డీ ఓ వసంత, మండల స్పెషల్ అధికారి రామారావు నాయక్, ఎంపీడీఓ మల్లికార్జున్, డి టి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 20 జూన్ 2025

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నందు బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి ఆధ్వర్యంలో భావి భారత ప్రధాని మన ప్రియతమ నేత లోకసభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి నా పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారావు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జ్వాల సెక్రటరీ వేణుగోపాల్ కార్యదర్శి ఉపేందర్ ట్రెజరీ రాము శివాలయ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు మధిర నియోజకవర్గం గాంధీ పద కన్వీనర్ వాసంబర్ కోటేశ్వరరావు మాజీ జెడ్పిటిసి మధు సుధీర్ బాబు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనప్రియ కుమార్ కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు మహిళా నాయకురాలు రేణుక ప్రభావతి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరీదు తిరుపతయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాహుల్ గాంధీ కి మంచి ఆయుర్య ఆరోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకున్నారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్తెలుగుదేశం మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజ ముఖ్యమంత్రివర్యులు, విశ్వ విఖ్యత నటసార్వ బౌమ, పద్మశ్రీ అవార్డు గృహీత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రాయనపేట గ్రామంలో ఈనెల 21వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు,జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు జాతీయ అధికార ప్రతినిధి టిటిడి మెంబర్ నన్నూరి నర్సిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే వారు మధ్యాహ్నం రెండు గంటలకు పార్టీ కార్యాలయం వద్దకు రావాలని, పార్టీ కార్యాలయంలో నుండి బైక్ ర్యాలీ గా రాయాన్నపేటకు చేరుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ హెూదాలో ఉన్న నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట ముగింపు కార్యక్రమాల్లో ఘనంగా క్రీడా పోటీల నిర్వహణ



మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట: విద్యాశాఖ షెడ్యూల్ ప్రకారం బడిబాట ముగింపు కార్యక్రమం లో భాగంగా నర్మెట్ట మండలం మాన్ సింగ్ తండ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.క్రికెట్,కబడ్డీ,వాలీ బాల్,టెన్నికాయిట్,స్కిప్పింగ్ తదితర పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పగిడిపల్లి దామోదర్ ఉపాద్యాయులు రావుల రామ్మోహన్ రెడ్డి,అంగన్ వాడి టీచర్ లక్ష్మీ,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొంగరకలాన్ కలెక్టరేట్ రోడ్డు మార్గంలో విరిగిన స్తంభం

### -విద్యుత్ అధికారి ఏడి సీతారాం కు వినతి పత్రం అందజేత

### బీఎస్పీ పార్టీ నియోజకవర్గ కోశాధికారి బంగరి గల్ల మహేందర్





మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా రోడ్డు మార్గంలో ఫాక్స్ కాన్ కంపెనీ వెళ్లే దారిలో విద్యుత్ సరఫరా ఎలక్ట్రికల్ పోల్ (స్తంభం) మొదలు భాగం విరిగి ఉంది. ఫాక్స్ కాన్ కంపెనీలో పనిచేసే ఉద్యోగులు ఉద్యోగరీత్యా బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు, వివిధ వాహనాలలో ప్రయాణిస్తుంటారు. ఈదురు గాలులు, వర్షాలు సంభవిస్తే విద్యుత్ స్తంభం విరిగిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ప్రమాదాలు జరగక ముందే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోని కొత్త స్తంభాన్ని వేయగలరని కోరారు. తదనంతరంబహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో బంగరిగళ్ళ మహేందర్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కోశాధికారి అధ్యక్షతన ఇబ్రహీంపట్నం విద్యుత్ అధికారి సీతారాం ఎం డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు మంద రాజు, ఉపాధ్యక్షులు కరుణాకర్, ముచ్చర్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఎర్రుపాలెం మండలాలకు మహర్దశ



మనస్సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మందా అశోక్తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో మధిర మండలం వంగవీడు గ్రామ వద్ద వైరా నదిపై 600 కోట్ల రూపాయలతో అతిపెద్ద సాగునీటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు చేయబడినది. దీనిలో భాగంగా వైరా నదిపై అతి పెద్ద చెక్ డ్యాం మరియు మూడు పంప్ హౌస్ లను నిర్మించడం జరుగుతుంది. ఈ పంప్ హౌస్ లకు విద్యుత్ సరఫరా కోసం ఒక ప్రత్యేకమైన సబ్ స్టేషన్ ను వంగవీడు గ్రామం వద్ద నిర్మించడం జరుగుతుంది. ఈ మూడు పంప్ హౌస్ లో ఒకటి వంగవీడు నుండి నాగవరపాడు-మర్లపాడు మధ్యలో సాగర కాలువకు అనుసంధానం రెండవది జమలాపురం కాలువ వరకు మూడవది నరసింహాపురం(మైలవరం) కాలువకు వీటిని అనుసంధానం జరుగుతుంది. దీని ముఖ్య ఉద్దేశం నాగార్జున సాగర్ యొక్క జలాలు ఈ రెండు మండలాలకు అందకపోవడం వల్ల రైతుల సాగునీటి కష్టాలను తీర్చడం కోసం ఈ ప్రాజెక్ట్ నిర్మించడం జరుగుతుంది.దీన్ని నిర్మాణానికి అన్ని అనుమతులు మంజూరు చేయబడినవి. అతి త్వరలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపనకు స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆయిలూరి సత్యనారాయణరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశీ ఇరిగేషన్ డిఈ నాగబ్రహ్మం ఇరిగేషన్ జేఈ శాంతి ,మాజీ ఎంపిటిసి అయిలూరి జనార్దన్ రెడ్డి మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఓబుల లక్ష్మారెడ్డి,భుక్యా గోరియా చెరుకూరి సురేష్ బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి కృష్ణారెడ్డి పలగాని మురళి ఇతరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం

తిరుమలగిరి (సాగర్) మండలం ఈ ఖరీఫ్ సీజన్లో రైతుల పంట సాగు కోసం ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి 6000 చొప్పున రైతు భరోసా ఇవ్వడంపై గిరిజనులు హర్ష%శీ% వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరి (సాగర్) మండలంలోని సుంకిశాల తండాలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కేలావత్ నగేష్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలభిషేకం చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు.. ఇచ్చిన మాట తప్పకుండా రైతుల సంక్షేమానికి, పంటల సాగుకు మద్దతుగా ఖరీఫ్ సీజన్కు ముందే రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు బోనస్ అందజేయడంతో పాటు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ అమలు చేస్తుందని అన్నారు.. రానున్న రోజుల్లో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ల సారధ్యంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ గంటా మోగిస్తామని తెలియజేశారు.. కే. తావు నాయక్, రమావత్ జబ్బర్ నాయక్, రమావత్ సూర్య నాయక్, దశరథ, సీతారాం, పాల్తి బిచ్యా నాయక్, సోనాలి, ద్వాలి, చాంది భాయ్, బుజ్జి బాయ్, రమావత్ చందు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ సన్నిధిలో నిరంతర దాత

### పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి శ్రీహరి

పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల లో పాల్గొన్న పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందుకూరి శ్రీహరి గ్రామ దేవతల కృపతో గ్రామ ప్రజలందరూ ఆనందంగా ఉండాలి మాజీ పిఎసిఎస్ చైర్మన్కందుకూరి శ్రీహరినీ ఘనంగా శాలువతో సన్మానించిన మాజీ సర్పంచ్ చీకోటి పోచయ్యమాజీవార్డ్ మెంబర్ చికోటి సరిత రమేష్ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు





(మన సాక్షి గొంతుక )జూన్ 19 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి శంకరంపేట్ మండలం గజగట్లపల్లి లో గురువారం నాడు గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి గ్రామ దేవతల ఉత్సవాల్లో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి శ్రీహరి మాట్లాడుతూ పోచమ్మ తల్లి కృపతో గ్రామ ప్రజలందరూ ఆనందంగా ఉండాలినీ పోచమ్మ తల్లి కృపతో గ్రామ ప్రజలు అందరూ సుఖంగా సుభిక్షంగా సుఖ శాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యాలతో అమ్మవారి కృప తో పోచమ్మ తల్లి దేవతల కరుణ కటాక్షలతో బాగా వర్షాలు సమృద్ధిగా కురిసి బాగా పంటలు బాగా పండాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి శ్రీహరి మాట్లాడారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ పిఎ సి ఎస్ చైర్మన్ ను కందుకూరి శ్రీహరిని శాలువాతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చీకోటి పోచయ్య మాజీ వార్డ్ మెంబర్ ధర్పల్లి రాములు చీకోటి పెద్ద రాములు చీకోటి దుర్గయ్య చీకోటి పోచయ్య చికోటి రాములు చికోటి పెద్దింటి రాములు చికోటి పెద్దింటి పెంటయ్య చికోటి పెద్ద రమేష్ చికోటి బాబు చికోటి పెద్ద ఎల్లం చికోటి మహేష్ చీకోటి శంకర్ చికోటి కిష్టయ్య రెడ్డిపల్లి అన్న సారం బాబు పాపయ్య చీకోటి ప్రకాష్ చికోటి పెద్దింటి నర్సింలు చికోటి అశోక్ చికోటిచిన్న ఎల్లం చికోటి గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు




## మీ అందరి ఆశీస్సులు శతకోటి దీవెనలు.. రమా ముదిరాజ్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 19 హైదరాబాద్ నా పుట్టినరోజు సందర్భంగా మీరు నన్ను ఆశీర్వదించినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న రమా ముదిరాజ్ అనబడే నేను సంఘం కోసం పరితపిస్తూ రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళా సంఘాన్ని చైతన్యం చేయాలనే ఉద్దేశంతోటి కంకణం కట్టుకొని రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యత నిర్వహిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్కై పని చేస్తూ ఇటువంటి ఆపద వచ్చినా గాని వెంటనే స్పందిస్తూ మహిళలకు అందుబాటులో ఉంటూ వారి యొక్క సేవ కార్యక్రమాలకు వెన్నంటూ ఉంటూ వాళ్లను ప్రోత్సహిస్తూ సంఘంలో ఉన్న వాళ్ళని ఎప్పటికప్పుడు వారి యొక్క బాధలను వారి యొక్క కష్టాలలో తోడు నీడ ఉంటూ వారి కష్టాల్లో కూడా పాలుపంచుకుంటున్నా ఎండనక వాననక కష్టపడి పనిచేస్తున్న మన సంఘం యొక్క అభివృద్ధికై నిరంతరం కష్టపడుతున్న ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కోసం సేవా భావనతో ముందుకు వెళుతున్న కాబట్టి మీ అందరి యొక్క సహకారాలు మా వెన్న అంటూ ఉండాలని కోరుకుంటున్నాను. అని రమ ముదిరాజ్ అన్నారు